కోరుట్ల: పట్టణంలోని తహసీల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఆశ కార్యకర్తలు

పెగడపల్లి: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద..

కథలాపూర్: మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న ఆశ కార్యకర్తలు

ఆశ కార్యకర్తల నిరసన

కోరుట్ల/పెగడపల్లి/కథలాపూర్/రాయికల్, మార్చి 25: తమ డిమాండ్లను నెరవేర్చాలని శాంతియుతంగా నిరసన తెలిపిన ఆశ కార్యకర్తలపై పోలీసులు దాడి చేయడాన్ని ఖండిస్తూ కోరుట్ల పట్టణంలోని తహసీల్ కార్యాలయం ఎదుట మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ. 18 వేల ఫిక్స్‌డ్ వేతనం, ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తయిన వారికి ప్రమోషన్, బీమా సౌకర్యం, ఆదివారం సెలవు ఇవ్వాలని, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్, పనిభారం తగ్గింపు, తదితర డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పద్మ, స్వప్న, అన్నపూర్ణ, నాగమణి, సుమలత, గంగాభవానీ, మమత, విజయ పాల్గొన్నారు. పెగడపల్లిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆశ కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తల సంఘం నాయకులు ఆత్మకూరి అనోజ, మచ్చ సుజాత, పబ్బ వసంత, బొమ్మెన రజిత, అరికట్ల చంద్రకళ పాల్గొన్నారు. కథలాపూర్ మండలంలోని ఆశ కార్యకర్తలు స్థానిక తహసీల్ కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకుంటే పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కాగా, తహసీల్దార్ వినోద్, ఎస్ఐ నవీన్‌కుమార్ వచ్చి సముదాయించారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం తహసీల్దార్‌కు అందజేశారు. అనంతరం ఆశ కార్యకర్తలు ఆందోళనను విరమించారు. రాయికల్‌లోని శివాజీ విగ్రహం వద్ద ఆశ కార్యకర్తలు మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు.

ఇఫ్తార్ విందు

జగిత్యాల టౌన్, మార్చి 25: ఇఫ్తార్ విందు వంటి కార్యక్రమాలు సామాజిక సమైక్యతకు మార్గదర్శకంగా నిలుస్తాయని కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఆర్డీవో శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలనాధికారి హకీమ్, టీఆర్ఈఎస్ఏ అధ్యక్షుడు ఎండీ వకీల్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి, ఆయా ఉద్యోగ సంఘాల నాయకులు, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

కోరుట్ల, మార్చి 25: మండలంలోని సర్వరాజ్‌పూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను మంగళవారం ఎంపీడీవో రామకృష్ణ పరిశీలించారు. కూలీలకు కూలి గిట్టుబాటు అయ్యేలా కొలతలు తీయాలని సిబ్బందికి సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కలిసి పనుల పురోగతిని పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. వివిధ దశల్లో ఇంటి నిర్మాణానికి రూ. లక్ష చొప్పున మొత్తం రూ. 5 లక్షలు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవి, ఫీల్డ్ అసిస్టెంట్ లఖ్‌పతి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ సత్యప్రసాద్

సారంగాపూర్: బీర్‌పూర్‌లో పీహెచ్‌సీ భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

సారంగాపూర్, మార్చి 25: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు గడువులోగా పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. బీర్‌పూర్ మండలం చిత్రవేణి గూడెంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. అలాగే, తాళ్లధర్మారం, కొల్వాయితో పాటు సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లిలో హెల్త్ సబ్ సెంటర్ల భవనాలు, బీర్‌పూర్‌లో పీహెచ్‌సీ భవన నిర్మాణ పనులను పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, కొల్వాయి సబ్ సెంటర్ నిర్మాణ పనులు 20 రోజుల్లో, తాళ్లధర్మారం, లక్ష్మీదేవిపల్లి సబ్ సెంటర్ల నిర్మాణ పనులు ఏప్రిల్ చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో డీపీవో మధుసూదన్, డీఈ మిలింద్, తహసీల్దార్లు జమీర్, ముంతాజొద్దీన్, ఎంపీడీవోలు చౌడారపు గంగాధర్, లచ్చాలు, ఎంపీవో సలీమ్, గృహ నిర్మాణ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం కావాలి

జగిత్యాల, మార్చి 25: యాసంగిలో పండించిన వరి ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం కావాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం ఆయన అదనపు కలెక్టర్ బీఎస్ లతతో కలిసి యాసంగి ధాన్యం కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా చేపట్టి, డబ్బులు 48 గంటల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమయ్యేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలో 5.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, 424 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కేంద్రాల్లో టార్పాలిన్లు, తేమ కొలిచే , వేయింగ్ మిషన్లు, గన్నీ బ్యాగులు, ఇతర సామగ్రి అందుబాటులో ఉంచాలని సూచించారు. కేంద్రాల్లో సన్న వడ్లు, దొడ్డు వడ్లకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. పంట కోతలు జరిగేటప్పుడు హార్వెస్టర్ల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తూకం వేసిన ధాన్యం వెంటవెంటనే మిల్లులకు తరలించాలన్నారు. రైస్ మిల్లులో తాలు పేరిట ధాన్యం కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను కొనుగోలు కేంద్రాల్లోనే పరిశీలించి పంపాలన్నారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల్లో హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా మార్కెటింగ్ అధికారి జితేందర్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

మెట్‌పల్లి, మార్చి 25: మెట్‌పల్లిలో విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం పట్టణ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మంగళవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా కొండా మురళి, ఉపాధ్యక్షుడిగా ఎదులాపురం కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఇంద్రాల ఈశ్వర్, కోశాధికారిగా మద్దెనపల్లి స్వామి, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యం, నాయకులు వెంకటరమణ, కొడిమ్యాల వెంకటస్వామి, గజేంద్రభీష్మ, అశోక్, అంజయ్య, శ్రీనివాస్, వేణుగోపాల్, మట్టెల గంగాధర్, అందె మారుతి, లక్ష్మణ్, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పసుపు క్వింటాల్ @ రూ.13,001

మెట్‌పల్లి, మార్చి 25: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం పసుపు కొమ్ము(కాడి) క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.13,001, కనిష్ఠంగా రూ.8,226, పసుపు మండ (గోళ) గరిష్ఠంగా రూ. 12,001, కనిష్ఠంగా రూ.8,886, పసుపు చూర గరిష్ఠంగా రూ.11,666, కనిష్ఠంగా రూ. 8 వేలు పలికింది. కాగా, 1489 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేసినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

మెట్‌పల్లి, మార్చి 25: లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మాతా, శిశు సంరక్షణ జిల్లా అధికారి డాక్టర్ జైపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని స్కానింగ్ సెంటర్లను మంగళవారం ఆయన ఆర్డీవో శ్రీనివాస్‌తో కలిసి తనిఖీ చేశారు. పెషేంట్లకు సంబంధించి కనీస వసతులు, వెంటిలేషన్, వెయిటింగ్ హాల్, డాక్టర్ల విద్యార్హత, రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించారు. నిబంధనల ప్రకారం అన్ని సక్రమంగా ఉన్న సెంటర్ల అనుమతికి సిఫారసు చేస్తామని ఆర్డీవో తెలిపారు. ప్రతి నెల 5న ఫారం ఎఫ్‌ను కేటాయించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సమర్పించాలని సూచించారు. ఫారం ఎఫ్ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఒకేలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య సిబ్బంది భూమేశ్వర్, శంకర్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

మెట్‌పల్లి/కోరుట్ల, మార్చి 25: రంగారెడ్డి జిల్లాలో న్యాయవాది ఇజ్రాయెల్ హత్యను ఖండిస్తూ మెట్‌పల్లి, కోరుట్ల బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం తమ కోర్టు విధులను బహిష్కరించారు. ఆయా కోర్టుల ప్రాంగణం ఎదుట నిరసన తెలిపారు. నిందితులను కఠినంగా శిక్షించాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, కోరుట్ల బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

జగిత్యాల టౌన్, మార్చి 25: జగిత్యాల కలెక్టరేట్‌లో టీఎన్జీవో, ట్రెసా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ బీఎస్ లత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, టీఎన్జీవో, ట్రెసా ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో, ట్రెసా జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్‌రెడ్డి, ఎండీ వకీల్, మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, కలెక్టరేట్ ఏవో షాదబ్ హకీమ్, టీఎన్జీవో నాయకులు మహమూద్, సాహెద్‌బాబు, రాజేశం, సుగుణాకర్, మధుకర్, వరప్రసాద్, కిరణ్, మమత, శ్రావణి, మమత, సువర్ణ, భాగ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

ధాన్యం మిల్లింగ్ త్వరగా పూర్తి చేయాలి

జగిత్యాల టౌన్, మార్చి 25: మిల్లర్లు తమకు కేటాయించిన ధాన్యం మిల్లింగ్‌ను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత సూచించారు. బుగ్గారం, ధర్మపురి మండలాల పరిధిలోని పలు రైస్ మిల్లులను మంగళవారం ఆమె సందర్శించారు. మిల్లింగ్ పాయింట్లు, రికార్డులను తనిఖీ చేశారు. కేటాయించిన ధాన్యం, మిల్లింగ్ పూర్తయిన ధాన్యానికి సంబంధించిన వివరాలు మిల్లర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నాపూర్‌లోని నర్సరీని సందర్శించారు. తిమ్మాపూర్ గ్రామ పంచాయతీని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి అవగాహన కల్పించి, ఈనెల 31లోగా ఫీజు చెల్లించేలా చూడాలని పంచాయతీ అధికారులకు సూచించారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

వెల్గటూర్, మార్చి 26: ఎండపల్లి మండలంలోని పలు ఎరువుల దుకాణాల్లో జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా దుకాణాల్లో స్టాక్, రికార్డుల నిర్వహణ, గోదాంల్లో నిల్వలను పరిశీలించారు. అంతకు ముందు వెల్గటూర్ రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమానికి హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మహేశ్, సాయి, ఏఈవోలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

లబ్ధిదారుకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ ఎల్ రమణ

జగిత్యాల/పెగడపల్లి, మార్చి 25: జిల్లా కేంద్రంలో లబ్ధిదారులకు మంగళవారం ఎమ్మెల్సీ ఎల్ రమణ, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గట్టు సతీశ్, ఆనంద్‌రావు, వొల్లెం మల్లేశం, దయాల మల్లారెడ్డి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల కోసం నిరీక్షణ

కథలాపూర్, మార్చి 25: మండలంలో కులం, ఆదాయం సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు రోజుల తరబడి నిరీక్షిస్తున్నారు. దరఖాస్తుదారులు మీ సేవా కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయించి, తహసీల్ కార్యాలయంలో సంబంధిత దరఖాస్తు ఫారాలు అందిస్తున్నారు. సర్వర్ డౌన్ సమస్యతో తామేమి చేయలేమని తహసీల్ కార్యాలయంలోని సంబంధిత సెక్షన్ అధికారులు చెప్పడంతో దరఖాస్తుదారులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. సుమారు 3 రోజులుగా ఇదే పరిస్థితి ఉందని పలువురు వాపోతున్నారు. ఉన్నతాధికారులు చొరవ చూపి సర్వర్ డౌన్ సమస్యను పరిష్కరించి, సర్టిఫికెట్లు త్వరగా జారీ అయ్యేలా చొరవ చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఆర్ఎంను కలిసిన డీఎం

జగిత్యాల, మార్చి 25: ఆదిలాబాద్ డిపో మేనేజర్‌గా పనిచేసిన కల్పన బదిలీపై జగిత్యాల డిపోకు వచ్చి బాధ్యతలు చేపట్టింది. కాగా, మంగళవారం ఆమె కరీంనగర్‌లోని ఆర్ఎం కార్యాలయంలో ఆర్ఎం రాజు, సిబ్బందిని మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాలు అందజేశారు.

తహసీల్దార్‌కు వినతి

మల్లాపూర్, మార్చి 25: మండలంలోని నడికుడ గ్రామ రెవెన్యూ పరిధిలో తమకు సమాచారం లేకుండా ఎలాంటి డీ-1 పట్టాలను చేయవద్దని తహసీల్దార్ వీర్‌సింగ్‌కు మంగళవారం గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డీ-1 పట్టాల కోసం ఎవరైన దరఖాస్తు చేస్తే తమ గ్రామ పంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డుపై అతికించాలని కోరారు. నాయకులు రాజేందర్‌రెడ్డి, చిన్నారెడ్డి, మల్లేశ్, ఇస్తారి, చిన్నయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్, ప్రశాంత్, తదితరులున్నారు.

రోబోటిక్స్‌పై వర్క్‌షాప్

జగిత్యాల టౌన్, మార్చి 25: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాలలో భౌతిక శాస్త్రం, కంప్యూటర్ సైన్స్ సంయుక్త ఆధ్వర్యంలో రోబోటిక్స్‌పై మంగళవారం విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చంద్రయ్య, అధ్యాపకులు డాక్టర్ రాజు, డాక్టర్ వాసవి, డాక్టర్ వరప్రసాద్, సంగీతా రాణి, సుజాత, డాక్టర్ శ్రీలత, కుమారి నీరజ, డాక్టర్ జమున, సుష్మిత, సంగీత పాల్గొన్నారు.

ఆలయాలకు విరాళం

మేడిపల్లి, మార్చి 25: భీమారం మండలం మన్నెగూడెం గ్రామ శివారులో పల్లగుట్టపై నిర్మిస్తున్న గణపతి, శ్రీరామ, వేణుగోపాలస్వామి, అయ్యప్ప, విఘ్నేశ్వర స్వామి ఆలయాలకు గ్రామానికి చెందిన రాచర్ల రమేశ్ దంపతులు రూ. 21,000 ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తేలు నరేశ్, మాజీ ఎంపీటీసీ చెన్నమనేని సత్యారావు, సభ్యులు కటుకం రమేశ్, కొండ కిషన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తగా ఉండాలి

మారుతీనగర్, మార్చి 25: మెట్‌పల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో హమాలీలకు మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవిలో జాగ్రత్తలు పాటించాలని హమాలీలకు సూచించారు. ఇక్కడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరి నవీన్, కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, తదితరులున్నారు.

విద్యార్థులకు అవగాహన

ఇబ్రహీంపట్నం, మార్చి 25: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం మానవహక్కుల హెల్ప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మానవ హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరంకుశం, ప్రిన్సిపాల్ ప్రభాకర్, వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పెంపకంతో ఆర్థికాభివృద్ధి

కోరుట్ల, మార్చి 25: గ్రామీణ ప్రాంత మహిళలు పెరటి కోళ్ల పెంపకం చేపట్టి ఆర్థికాభివృద్ధి సాధించాలని పీవీ నరసింహరావు పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్ సూచించారు. పట్టణంలో పశు వైద్య కళాశాల (కోళ్ల శాస్త్ర విభాగం) ఆధ్వర్యంలో, జాతీయ మాంస పరిశోధన సంస్థ సహకారంతో 'పెరటి కోళ్ల పెంపకంతో ఆర్థికాభివృద్ధి, పోషణ ఆహార భద్రత' అంశంపై మంగళవారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీన్ మాట్లాడుతూ, రాజశ్రీ, గ్రామప్రియ, శ్రీనిధి, వనశ్రీ లాంటి కోళ్ల పెంపకం చేపట్టి స్వయం ఉపాధి పొందాలని సూచించారు. అనంతరం పెరటి కోళ్ల పెంపకం, యాజమాన్య పద్ధతులను వివరిస్తూ ముద్రించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పశు వైద్య కళాశాల విభాగాధిపతులు కృష్ణప్రసాద్, రాంబాబు, పరశురాములు, రవికాంత్, సురేశ్, అనిత, తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ సామగ్రి అందజేత

కోరుట్ల, మార్చి 25: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానకు మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ మంగళవారం శానిటేషన్ సామగ్రిని అందజేశారు. మాజీ కౌన్సిలర్‌కు దవాఖాన సూపరింటెండెంట్ సునీతారాణి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ ఆర్ఎంవో వినోద్, శానిటేషన్ ఇన్‌చార్జి డాక్టర్ రమేశ్, వైద్య సిబ్బంది సురేందర్, సంతోష్, రాజేందర్, తదితరులున్నారు.

కనకదుర్గమ్మను దర్శించుకున్న మాజీ మంత్రి

మాజీ మంత్రి ఈశ్వర్‌కు కనకదుర్గాదేవి చిత్రపటం ఇస్తున్న ఆలయ అధికారులు

పెగడపల్లి, మార్చి 25: విజయవాడలోని కనకదుర్గ అమ్మవారిని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఈశ్వర్ పేర్కొన్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధుకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేతలు వోరుగంటి రమణారావు, లోక బాపురెడ్డి, హరిచరణ్ రావు, ముత్యాల బలరాంరెడ్డి, మాధవరావు, రాజసుమన్‌రావు, సాగి శ్రీనివాస్‌రావు, జలంధర్‌రెడ్డి, గంగాధర్‌రావు, సంపత్, తదితరులున్నారు.

సంఘాలు-కార్యవర్గం

ఇబ్రహీంపట్నం, మార్చి 25: మండల కేంద్రంలోని నాయీ బ్రాహ్మణ సేవా సంఘ భవనంలో మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వర్షకొండకు చెందిన సమ్మెట రాజేశ్, ప్రధాన కార్యదర్శిగా ఇబ్రహీంపట్నంకు చెందిన పసునూరి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా గోదూర్‌కు చెందిన రాచకొండ రవి, కోశాధికారిగా కొమటికొండాపూర్‌కు చెందిన వెల్లుల్ల రమేశ్, గౌరవాధ్యక్షుడిగా అమ్మపేటకు చెందిన చింతకుంట రాజగంగారాంను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్, మార్చి 25: మల్లాపూర్‌లోని ఐకేపీ కార్యాలయంలో మహిళా సంఘాల సమాఖ్య మండల కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా ఆకుల తేజ శ్రీ (మల్లాపూర్), కార్యదర్శిగా ఎండీ రేష్మా (మొగిలిపేట), కోశాధికారిగా మారంపల్లి సాహిత్య (ముత్యంపేట) ఎన్నికైనట్లు ఏపీఎం దేవరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు లక్ష్మీ రాజం, రమేశ్, స్రవంతి, రాజు, వీవోఏలు, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సభ్యుల సమావేశం

మల్లాపూర్, మార్చి 25: మండలంలోని సిరిపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తోట రాజారం మాట్లాడుతూ, మల్లాపూర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎనిమిదేళ్లలో రేకుర్తి కంటి దవాఖాన సహకారంతో సుమారు 2200 మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయించినట్లు తెలిపారు. అనంతరం లయన్స్‌క్లబ్ పదాధికారులను సభ్యులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు రాజేందర్, రాజేశ్వర్, మల్లయ్య, రాంరెడ్డి, రాంప్రసాద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

మల్లాపూర్, మార్చి 25: మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన మల్లికార్జునస్వామి ఆలయం వద్ద మంగళవారం జాతర వైభవంగా నిర్వహించారు. కాగా, ఆలయంలో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో యాదవ సంఘం సభ్యులు, అఖిలపక్షం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం

జగిత్యాల టౌన్, మార్చి 25: జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుంచి నిర్వహించే ఇంటర్ మూల్యాంకనానికి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, సాంఘిక సంక్షేమ, మహాత్మా జ్యోతిబా పూలే, ఆదర్శ, కస్తూర్బా, మైనార్టీ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు హాజరు కావాలని జిల్లా ఇంటర్ పరీక్షల నోడల్ అధికారి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిన్సిపాళ్లకు ఎగ్జామినర్ ఉత్తర్వులు మీ కళాశాల లాగిన్‌లోకి పంపించినట్లు పేర్కొన్నారు.

పనులు వేగవంతం చేయాలి

సారంగాపూర్, మార్చి 25: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో చౌడారపు గంగాధర్ లబ్ధిదారులకు సూచించారు. నాయకపు గూడెం గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని లబ్ధిదారుకు సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించారు. కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలో రజకులకు అన్యాయం

కొడిమ్యాల, మార్చి 25: రాష్ట్రంలో రజక కులస్తులు 22 లక్షల జనాభా ఉన్నారని, బడ్జెట్‌లో కేవలం రూ. 200 కోట్లు కేటాయించి కాంగ్రెస్ సర్కార్ తీవ్ర అన్యాయం చేసిందని రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్ పేర్కొన్నారు. మండలంలోని రామ్‌సాగర్ గ్రామంలో మంగళవారం రజక కులస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్‌సాగర్ గ్రామానికి చెందిన బండపల్లి మల్లేశ్వరిని రజక సంఘం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా నియమిస్తూ, నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు లక్ష్మణ్, లక్ష్మీరాజం, గంగయ్య, మహేశ్, సత్తయ్య, అరవింద్, అంజయ్య, లత, భారతి, తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు సదుపాయాలు కల్పించాలని వినతి

కొడిమ్యాల, మార్చి 25: కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తులకు సదుపాయాలు కల్పించాలని మంగళవారం ఈవో శ్రీకాంతరావుకు సామాజిక కార్యకర్త బింగి మనోజ్‌కుమార్ వినతి పత్రం అందజేశారు. ఆలయానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారని, తాగునీరు, వసతి గదులు, కోనేరులో శుద్ధ జలం ఏర్పాటు చేయాలని కోరారు.

పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి

జగిత్యాల, మార్చి 25: మహాత్మా జ్యోతిబా పూలే-సావిత్రీబాయి పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలని టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని బీసీజేఏసీ భవ